## దేవుడు స్త్రీయా పురుషుడా లేక రెండూనా లేకుంటే ఏదికాదా?

| |
|---|
| Key Term **Aββα** |
| Daddy, Papa |

**దేవుడు స్త్రీ కాదు పురుషుడు కాదు!**
దేవుడు పాతనిబంధన దినాలలో వున్న కనానీయుల దేవుతలు, భారతదేశములో వున్న హిందూమత దేవుళ్లు, గిరిజనలు కొలిచే దేవతలు, నేడు ఆధునికముగా పూజింపబడే పూర్వీకులు దేవతలు వంటి వాడు కాడు. దేవుడు లింగబేధమునకు అతీతుడు. దేవుడు పొడవటి గడ్డముగల వృద్ధుడని ఆయన కాళ్లు చేతులకు పది వ్రేళ్లు వుంటాయని క్రైస్తవులు నమ్మరు. దేవునికి స్త్రీ అవయమవముల వంటి శరీరము వుండదనేది ముమ్మాటికి వాస్తవం. యోహాను 4:24లో యేసు దీనిని గూర్చి ‘‘దేవుడు ఆత్మ’’ అని ఎంతో స్పష్టత నిచ్చాడు. వాక్యము శరీరాన్ని ధరించినప్పుడు యేసు పురుష రూపాన్ని కలిగి వున్నాడు. ఏదిఏమైనప్పటికి ఆయన నిత్యుడైయున్నాడు. త్రిత్వములో వున్న దేవుడు లింగబేధము లేనివాడై వున్నాడు.

**యేసు ఎందుకు దేవునిని ‘తండ్రీ’ అని సంబోధించాడు?**
యేసు దేవునిని తండ్రీ అని పిలుచుటలో దేవుడు తన ప్రజలతో కలిగివున్న కుటుంబ సంబంధము ప్రేమ సన్నిహిత సాంగత్యమును ఋజువుచేసేదిగా వున్నది. యేసు ఈ భూమిమీదికి వచ్చినప్పుడు దేవుని పట్ల గౌరపదమైన యూదా ప్రజలు కనీసం ఆయన నామమును నుచ్చరించుటకైనను వ్రాయుటకైనను సాహసించేవారు కాదు. దేవుడు సమీపముగాను అందుబాటులోను వుండేవాడని యూదా బోధకులు బోధించేవారు కాదు. అయితే ఆదికాండము 2వ అధ్యాయములో దేవుడు వారితో కూడా మాట్లాడేవాడుగా నడిచేవాడుగా వుండుటలో అర్ధమేమిటి! యేసు దేవునిని తండ్రీ అని పిలుచుటలో ఆయన పురుషుడని చూపించుటకు కాదు గాని దేవుడు వారికి సన్నిహితుడుగాను సమీపముగాను అట్టి సంబంధము వారితో కలిగివున్నాడని ప్రజలు తెలుసుకొనగోరాడు.

దేవునికి స్త్రీ పురుషుల పదజాలము వాడబడినట్టు లేఖనాలు సెలవిస్తున్నాయి. ఎందుకంటే ప్రజలు దేవునిని సరైన విధానములో అర్ధము చేసికొనునట్లు సమాంతర లక్షణాలుగల రూపక లంకారపదాలు వాడబడ్డాయి. దేవుని స్త్రీ పురుషుల క్రియలను గూర్చి (ద్వితీయోపదేశ కాండము 32:18)గమనించండి. ‘‘నిన్ను పుట్టించిన ఆశ్రయదుర్గమును విసర్జించితివి. నిన్ను కనిన దేవుని మరచితివి’’ దేవుడు లింగబేధమునకు అతీతుడై యున్నాడు. అయితే స్త్రీ పురుషుల లక్షణాంశాలు ఆయనయందు ప్రతిఫలించేవిగా వున్నాయి!